క్లుప్తంగా

పంట నష్టపోయిన రైతుల జాబితాల ప్రదర్శన



కృత్తివెన్ను: మిచాంగ్ తుపానుకు దెబ్బతిన్న వరి పొలాలలోని పంట నష్టం అంచనాలు తయారయ్యాయని ఏఓ ఎస్.జెన్నీ తెలిపారు. పంట నష్టపోయిన రైతుల జాబితాలను సచివాలయాల వద్ద ప్రదర్శిస్తున్నామని చెప్పారు. గరిష్ఠంగా ఒక రైతుకు ఐదు ఎకరాలకు మించకుండా ఎన్యూమరేషన్ జరిగిందని, మండల వ్యాప్తంగా 1,369 ఎకరాలలో పంట నష్టపోయినట్లు గుర్తించామని చెప్పారు.

- మోపిదేవి: మిచాంగ్ తుపానుకు పంటలు దెబ్బతిన్న రైతుల భూ వివరాలతో కూడిన జాబితాను ఆర్‌బీకేల్లో ప్రదర్శిస్తున్నామని మండల వ్యవసాయాధికారి హెప్సిబా రాణి గురువారం తెలిపారు. ఈనెల 3 నుంచి 5వ తేదీ వరకు వర్షాలకు దెబ్బతిన్న వరిపొలాలను పరిశీలించి పంటనష్టం నమోదు చేసి జాబితాను ఆర్‌బీకేలలో ప్రదర్శించామన్నారు. రైతులు సరిచూచుకుని తేడాలు ఉంటే సంప్రదించాలని కోరారు.

రూ. 80 లక్షల అంచనాలతో సీసీ రోడ్ల నిర్మాణం



కృత్తివెన్ను: అంతర్గత రహదారుల నిర్మాణంతో గ్రామాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్న కుమారి అన్నారు. ఇటీవల చినగొల్లపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. దీనిలో భాగంగా స్థానికుల విజ్ఞప్తి మేరకు ఎంపిక చేసిన కొన్ని రోడ్లను నిర్మించాలని మంత్రి జోగి రమేష్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం రూ. 80 లక్షల అంచనాలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గంగాధర్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ వెంకట్రాజు, సర్పంచ్ సునీల్, జాన్‌రత్నం, బన్ను తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగంలో డిజిటల్ విప్లవం

- ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు
- విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

కోడూరు: విద్యారంగంలో భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి డిజిటల్ విప్లవానికి నాంది పలికిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. గురువారం కోడూరు జెడ్పీ పాఠశాలలో మండలంలోని 12 ప్రభుత్వ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న 261 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఎంఈఓ టీవీఎం రామదాసు అధ్యక్షతన జరిగిన సభలో రమేష్‌బాబు మట్లాడారు. బైజూస్ ప్రీ లోడెడ్ కంటెంట్ ఉన్న ట్యాబ్‌లను విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తోందని, వీటి ద్వారా నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొనేందుకు అవకాశాలు మెరుగ్గా ఉన్నాయని చెప్పారు. తెలుగు మన మాతృభాష అయినప్పటికి ప్రపంచంలో ఎక్కడకు వెళ్లినా ఇంగ్లిష్ తప్పనిసరి కావడంతో సీఎం జగనన్న ముందు చూపుతో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం విద్యను ప్రవేశపెట్టారని వివరించారు. ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు తెలిపారు.

చల్లపల్లిలో..

చల్లపల్లి: చల్లపల్లి జెడ్పీ హైస్కూల్‌లో గురువారం మధ్యాహ్నం ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా బైజూస్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి ట్యాబులను విద్యార్థులకు అందజేశారు. కౌశల్-2023 జిల్లా స్థాయి పోటీల్లో బహుమతులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు, ఇటీవల క్రీడల్లో రాణించిన ఇద్దరు విద్యార్థులకు నగదు బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందచేసి అభినందించారు.

ఘంటసాలలో..

ఘంటసాల జెడ్పీ హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు 214 మందికి ట్యాబ్‌లను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీపీ వేమూరి రజనీకుమారి, ఎంపీడీఓ అనూహ్య, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



కోడూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందించిన ఎమ్మెల్యే రమేష్‌బాబు

290 మందికి పంపిణీ..

మోపిదేవి: ప్రపంచ స్థాయి పోటీలకు చిన్నారులు ఎదగాలని జగన్ మామయ్య ప్రతి విద్యార్థికి బైజ్యూస్ కంటెంట్‌తో కూడిన ట్యాబ్‌లు అందించి ప్రోత్సహిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. మోపిదేవి జెడ్పీ పాఠశాలలో మండల పరిధిలో 8వ తరగతి చదువుతున్న 290 మంది విద్యార్థులకు ట్యాబ్‌లను గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ జగనన్న పుట్టిన రోజు సందర్భంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం-విద్యార్థుల ప్రగతికి సోపానంగా సుమారు రూ. 95.75 లక్షల విలువగల ట్యాబ్‌లను ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అందిస్తున్నారని చెప్పారు. ఆర్థిక సంపన్నుల పిల్లలకు ట్యాబ్‌లు ఉంటే తప్పు కాదని, అదే పేద పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా ట్యాబ్‌లు అందించి ప్రోత్సహిస్తుంటే పిల్లలు చెడిపోతున్నారని పచ్చమీడియా పనిగట్టుకుని అల్లరి చేస్తోందని చెప్పారు. పిల్లలు, తల్లిదండ్రులలో జగనన్నకు మంచి పేరు వస్తుందనే అక్కసుతో విమర్శలు చేస్తున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఇంటికి వచ్చే ప్రతిపక్ష నాయకులను ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం ఎందుకు వద్దన్నారో నిలదీయాలని సూచించారు. అనంతరం ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు. సర్పంచ్ నందిగం మేరీరాణి, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంఈఓ-1 విద్యాసాగర్, ఎంఈఓ-2 కె. రాజ్‌కుమార్, సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివ నాగమల్లేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ చోడాబత్తిన పూర్ణచంద్రరావు, లింగం జగదీష్‌కుమార్, బండారు సూరిబాబు, నందిగం అభిషేక రావు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థలో పెనుమార్పులు..

అవనిగడ్డ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో చేపట్టిన కార్యక్రమాలు రానున్న రోజుల్లో విప్లవాత్మకమైన మార్పులను తీసుకురానున్నాయని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, పదో తరగతి విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక సమకూర్చిన స్టడీ మెటీరియల్‌ను ఎమ్మెల్యే సింహాద్రి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ సీఎం జగనన్న విద్యా వ్యవస్థలో చేపట్టిన విధానాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమన్నారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి ఆధునిక సాంకేతిక విద్య అందించేలా చర్యలు తీసుకున్నారని వివరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంఈఓ ఎన్. శివశంకరరావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు షేక్ నజీర్‌బాషా పాల్గొన్నారు.



ఘంటసాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను అందిస్తున్న ఎమ్మెల్యే సింహాద్రి



గూడూరులో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ, ఎంపీపీ

- గూడూరు: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా ఆధునిక విద్యను అందించి ఉజ్వల భవిష్యత్ సాధించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని గూడూరు జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు అన్నారు. గురువారం గూడూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ సంగా మధుసూదనరావు, సర్పంచి లింగం సులోచనారాణి, రైల్వే బోర్డు సభ్యుడు మోటేపల్లి రత్నారావు, ఎంఈఓ సుబ్రహ్మణ్యం, హెచ్‌ఎం డి.పుష్పలత, నాయకులు లింగం విజయ్‌కుమార్, బత్తిన త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

హోమాలకు పూర్ణాహుతి



బంటుమిల్లి: మండల పరిధిలోని నాగేశ్వరరావుపేట పంచాయతీ శివారు జానకీరామపురం గ్రామంలోని వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ఐదు రోజులుగా నిర్వహిస్తున్న పలు హోమాలకు గురువారం పూర్ణాహుతి నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన సుబ్రహ్మణ్య షష్ఠి ఉత్సవాల్లో భాగంగా జరుగుతున్న లక్ష్మీగణపతి హోమం, నవగ్రహ శాంతి హోమం, సుబ్రహ్మణ్య హోమాలకు పండితులు వీరుభొట్ల సత్యకుటుంబరావు వేద మంత్రాల మధ్య ఆలయ ట్రస్టీ గంగిశెట్టి దేవానంద్ దంపతుల చేతుల మీదుగా పూర్ణాహుతి నిర్వహించారు.

ఆడుదాం ఆంధ్రాను విజయవంతం చేయండి

ఎంపీపీ చినబాబు

బంటుమిల్లి: మండలంలో సచివాలయ స్థాయిలో ఈ నెల 26 నుంచి ప్రారంభం కానున్న ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు, ఉపాధ్యాయులతో సమన్వయం చేసుకుని విజయవంతం చేయాలని ఎంపీపీ వెలివెల చినబాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ జె. స్వర్ణభారతి పర్యవేక్షణలో సర్వసభ్య సమావేశం జరిగింది. పలువురు అధికారులు తమ శాఖల నివేదికలను సమర్పించారు. మల్లేశ్వరం ఎంపీటీసీ పి. వీరబాబు కొర్లపాడు అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు మధ్యాహ్న భోజనం ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. దీనిపై ఎంఈఓ బి. త్రిపురసుందరీదేవీ స్పందిస్తూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పాఠశాలల ద్వారా భోజనం అందజేస్తున్నామన్నారు. కొర్లపాడు గ్రామంలో ఎందుకు అందడం లేదన్న విషయం విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. రెండో పంట సాగుకు మినుములు సకాలంలో సరఫరా చేయాలని వీరబాబు కోరారు. దీనిపై ఏఓ శివరామకృష్ణ స్పందిస్తూ ఏపీ సీడ్స్ నుంచి వస్తున్న విత్తనాలు దశలవారీగా సరఫరా అవుతున్నాయని చెప్పారు. గ్రామంలో పందుల సమస్యను బంటుమిల్లి ఎంపీటీసీ కమాల్‌బాషా సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని ఎంపీడీఓ తెలిపారు. ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీల పర్యవేక్షకుడు పీడీ మోహన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుంచి 2024 జనవరి 9వ తేదీ వరకు సచివాలయ స్థాయిలో పోటీలు జరుగుతాయని, ఉత్సాహవంతులు నేటికి సచివాలయంలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ స్థాయిలో యువతను శారీరకంగా, మానసికంగా బలోపేతం చేస్తూ ఆటలను గ్రామ స్థాయిలో ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో జెడ్పీటీసీ ఎం. వెంకటరమణ, వైస్ ఎంపీపీలు ఒడిమి చిన్నారిబాబు, కొల్లా లలిత, పలు గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో ఎంపీటీసీ వీరబాబుకు వివరణ ఇస్తున్న ఎంఈఓ

మెటీరియల్ పంపిణీ

పామర్రు: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతికి విద్యార్థులను తీర్చి దిద్దడంలో యూటీఎఫ్ సభ్యులు చేస్తున్న సేవలు అభినందనీయమని గుడివాడ డీవైఈఓ పద్మరాణి అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో యుటీఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతికి సంబంధించిన మోడల్ టెస్టు పేపర్స్‌ను గురువారం ఆవిష్కరించారు. పామర్రు ఎంఈవో-1 చంద్రశేఖర్‌సింగ్, ఎంఈవో-2 విజయవాణి, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శౌంతి అంకరవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

ప్రకటన

పాలిటెక్నిక్ కళాశాలలో క్రీడలు ప్రారంభం

గుడివాడ టౌన్: స్థానిక వీకేఆర్ అండ్ వీఎన్‌బీ పాలిటెక్నికల్ కళాశాలలో రాష్ట్ర స్థాయి టెక్నికల్ ఫీస్ట్ గురువారం జరిగింది. విద్యార్థులకు కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామన్నారు. టెక్నికల్ ప్రాజెక్ట్ ఎక్స్‌పో, క్విజ్, కల్చరల్ యాక్టివిటీస్, తెలుగు అమ్మాయి తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. కరస్పాండెంట్ కోదండరామయ్య, డైరక్టర్ కల్యాణ్‌కుమార్, ప్రిన్సిపల్ ఎం నాగు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌హెచ్‌వీ ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు: డీఎస్పీ

గుడివాడరూరల్: రద్దీగా ఉండే ప్రాంతాల్లో చోరీలను అరికట్టేందుకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ పి.శ్రీకాంత్ తెలిపారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో ఉన్న పోలీస్ కంట్రోల్ రూమ్ వద్ద ఆర్టీసీ బస్టాండ్ అధికారులు, టూటౌన్ సీఐ బి.తులసీధర్, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏడు సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ ప్రసాద్, అసిస్టెంట్ మేనేజర్, కొండలరావు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు: పోలీస్‌స్టేషన్‌ను గుడివాడ్ డీఎస్పీ పి. శ్రీకాంత్ గురువారం సందర్శించారు. ఆయనకు పమిడిముక్కల సీఐ కిషోర్‌బాబు, ఎస్ఐ విశ్వనాథ్, సిబ్బంది స్వాగతం పలికారు. కార్డులను పరిశీలించి కేసుల నమోదు వివరాలు, సిబ్బంది పనితీరు గురించి ఆరా తీశారు.

హైస్కూల్‌కు ఆర్వో ప్లాంటు

కలిదిండి: విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించడానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని కెనరా బ్యాంకు భీమవరం శాఖ ఏజీఎం కూనప రెడ్డి శ్రీనివాస్ తెలిపారు. కోరుకొల్లు జెడ్పీ హైస్కూల్‌లో రూ.1.70 లక్షలతో ఆర్వో ప్లాంటును గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ జేవీఎస్ గజపతి వర్మ, మాజీ సర్పంచ్ చన్నంశెట్టి సుబ్రహ్మణ్యం ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పోర్టు పనులు, మెడికల్ కళాశాల సందర్శన

మచిలీపట్నంటౌన్: మచిలీపట్నంలో నిర్మాణంలో ఉన్న బందరు పోర్టు, ప్రభుత్వ మెడికల్ కళాశాలను గురువారం కృష్ణా యూనివర్సిటీ విద్యార్థులు పరిశీలించారు. వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) విద్యార్థులకు ఈ రెండు అభివృద్ధి పనులను చూపించేందుకు తీసుకువెళ్లారు. కృష్ణా యూనివర్సిటీ నుంచి ప్రత్యేక బస్సుల్లో వీరిని తీసుకువెళ్లి నిర్మాణం పూర్తయి తరగతులు జరుగుతున్న ప్రభుత్వ మెడికల్ కళాశాలను చూపించారు. అనంతరం సముద్రతీరంలో శరవేగంగా జరుగుతున్న పోర్టు నిర్మాణ పనులను చూపించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు మాట్లాడుతూ సీఎం జగన్, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల పనులు పూర్తయి తరగతులు జరుగుతుండటం, పోర్టు పనులు వేగంగా జరగటం అభినందనీయమన్నారు. తద్వారా బందరు ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర నాయకుడు గాజుల భగవాన్ పాల్గొన్నారు.



పోర్టు పనులను పరిశీలిస్తున్న విద్యార్థులు. చిత్రంలో పేర్ని కిట్టు, భగవాన్

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన సీఎం జగన్

మేయర్ వెంకటేశ్వరమ్మ

మచిలీపట్నంటౌన్: రాష్ట్రంలోని పేద వర్గాల జీవితాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వెలుగులు నింపారని మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ అన్నారు. నగరంలోని 21, 25 డివిజన్లలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మేయర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ సీఎం జగన్ నవరత్న పథకాలను ప్రకటించి అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకాలతో పాటు పేదవర్గాలను ఆదుకునేందుకు మరిన్ని సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ పథకాలతో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఉన్నత వర్గాల్లోని పేదలను ఆదుకుంటున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆర్థిక స్వావలంబనను పొందాయని చెప్పారు. డెప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, 21, 25 డివిజన్ల కార్పొరేటర్లు మన్నే శారద, కొలుసు విజయగంగ, బందరుకోట పీఏసీఎస్ అధ్యక్షుడు వేమూరి బదరీనారాయణ, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ మేకల సుబ్బన్న, నాయకులు పాల్గొన్నారు. తొలుత ఆయా డివిజన్లలో జరిగిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన బోర్డులను, పార్టీ జెండాలను మేయర్ వెంకటేశ్వరమ్మ, సలార్‌దాదా ఆవిష్కరించారు. 21వ డివిజన్ బందరుకోటలో డివిజన్ కార్పొరేటర్ మన్నే శారదా, డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జ్ మన్నే శేషారావు ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. మేయర్ వెంకటేశ్వరమ్మ కేక్ కట్ చేసి పాఠశాల విద్యార్థులకు పంచారు.



సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మేయర్ వెంకటేశ్వరమ్మ

అభివృద్ధిని చూసి ఆదరించండి

కైకలూరు: గ్రామాల్లో అభివృద్ధిని చూసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మరోసారి పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. తామరకొల్లు గ్రామంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..' కార్యక్రమం గురువారం జరిగింది. గ్రామంలో జరిగిన అభివృద్ధి సంక్షేమ పథకాల బోర్డు, పార్టీ జెండాను నాయకులతో కలసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో రూ.20.08 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సీఎం జగన్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, సర్పంచ్ భట్రాజు శివాజీ, చెరుకువాడ బలరామరాజు, కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్మా నహేమియా తదితరులున్నారు.

'ఆడుదాం.. ఆంధ్రా'పై శిక్షణ

కైకలూరు: 'ఆడుదాం.. ఆంధ్రా' కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీపీ అడవి కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని సచివాలయ సెక్రటరీలు, డిజిటల్ అసిస్టెంట్లు, వలంటీర్లకు వ్యాయామోపాధ్యాయులతో శిక్షణ ఇచ్చారు. వాలీబాల్, కబడ్డీ వంటి ఆటల కోర్టుల కొలతలు, ఏ విధంగా ఆటలను నిర్వహించాలనే అంశాలపై పీడీలు శిక్షణ ఇచ్చారు. ఎంపీడీవో వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ మండలంలో 'ఆడుదాం.. ఆంధ్రా' నిర్వహణకు 13 క్రీడా మైదానాలను గుర్తించామన్నారు. తహసీల్దారు బి.మురళీకృష్ణ, ఎంఈఓలు డి.రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్లుప్తంగా

వైఎస్సార్ సీపీలో పలువురి చేరిక



చల్లపల్లి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన నచ్చి జనసేన పార్టీని వీడి వైఎస్సార్ సీపీలో చేరుతున్నామని చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు శివరామ దుర్గాపురం గ్రామానికి చెందిన తోట అనిల్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం చల్లపల్లి ప్రధాన కూడలిలో అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు సమక్షంలో తోట అనిల్ కుమార్, మరో పది మంది వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే రమేష్‌బాబు పార్టీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. తొలుత ఎమ్మెల్యే రమేష్‌బాబు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శీరం వెంకట సత్యనారాయణ (నానీ), మండల పార్టీ యూత్ అధ్యక్షుడు వెనిగళ్ల తారక జగదీష్, ఏఎంసీ డైరెక్టర్ మోతుకూరి కొండలు, ఎంపీటీసీలు మోపిదేవి ద్వారకానాథ్, నూకల వెంకటేశ్వరరావు, సర్పంచ్ వల్లూరు ఉమా, పీఏసీఎస్ చైర్మన్ పాగోలు ఫణి, నాయకులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ఆదరించాలి : పేర్ని కిట్టు



మచిలీపట్నంటౌన్: చేనేత వస్త్రాలను, హస్తకళా వస్తువులను నగర ప్రజలు ఆదరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని పిన్నమనేని టీచర్స్ గిల్డ్ హోమ్‌లో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర, హస్తకళ ప్రదర్శన, అమ్మకాల స్టాల్స్‌ను గురువారం రాత్రి పేర్ని కిట్టు మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి ప్రారంభించారు. కిట్టు మాట్లాడుతూ దేశంలోని పలు రాష్ట్రాలకు చెందిన చేనేత, హస్తకళా కళాకారులు రూపొందించిన వస్త్రాలు, వస్తువుల ప్రదర్శన, అమ్మకాలు చేస్తున్నారని చెప్పారు. నగర ప్రజలు వీటిని కొనుగోలు చేసి కళాకారులను ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, బీసీ సంక్షేమ సంఘం నాయకుడు షేక్ మౌలాలి, నిర్వాహకుడు గౌతమ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ సాబ్జి మృతి తీరని లోటు



ముదినేపల్లి రూరల్: ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ షేక్ సాబ్జి మృతి తీరని లోటని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షురాలు సాయిలక్ష్మి, ప్రధాన కార్యదర్శి దుర్గాప్రసాద్ అన్నారు. జెడ్పీ హైస్కూల్లో సాబ్జి సంతాప సభ గురువారం నిర్వహించారు. తుదిశ్వాస వరకు సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిన సాబ్జి మరణం ఉపాధ్యాయ లోకానికి తీరని లోటన్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ నేతలు పులి శ్రీనివాసరావు, జి.రమేష్, పాండురంగారావు, సింహాచలం, సత్యనారాయణ, ఎంవీ బేతాళరావు, సుందర మస్తాన్, ఆంజనేయప్రసాద్, జాన్సన్ బాబు, హరిబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాల పంపిణీ

గుడివాడ టౌన్: రాష్ట్రంలో ఏ ఒక్కరూ సొంత ఇల్లు లేనివారు ఉండకూడదనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయం అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. స్థానిక కైకాల సత్యనారాయణ కళామందిరంలో గురువారం పట్టణం, రూరల్ మండలానికి చెందిన 220 మంది లబ్ధిదారులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా ఇప్పటి వరకు ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయలేని సాహసోపేత కార్యక్రమాన్ని జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించారన్నారు. 2007లో తాను గుడివాడ నుంచి హైదరాబాద్ పాదయాత్ర చేయగా అప్పటి ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77 ఎకరాలు కొనుగోలు చేశారని గుర్తు చేశారు. అనంతరం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక 180 ఎకరాలు కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు అందజేశామన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో నా నియోజకవర్గంలో సొంత ఇల్లు లేని వారు ఒక్కరూ ఉండకూడదనే సంకల్పంతో ఈ ఇళ్ల స్థలాల పంపిణీ చేశామన్నారు. మీ బిడ్డల భవిష్యత్ కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం జగనన్నని ముఖ్యమంత్రి చేయడానికి అందరూ సహకరించాలని కోరారు. ఆర్డీఓ పి.పద్మావతి, హౌసింగ్ డీఈ రామోజీనాయక్, మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ, తహసీల్దార్ కె. ఆంజనేయులు, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, ఎంపీపీ పుష్పరాణి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల హృదయ విజేత సీఎం జగన్

- మంత్రి జోగి రమేష్
- వాడవాడలా ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు

పెడన: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజల హృదయాలు గెలిచారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. పెడనలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మంత్రి జోగి రమేష్ కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పట్టణంతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లోను, గ్రామాల్లోను జగనన్న చిత్రపటాలకు క్షీరాభిషేకాలు నిర్వహించారు.

- పెడన మండలంలో ఎంపీపీ రాజులపాటి వాణి, మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ గరికపాటి చారుమతి, పార్టీ మండల కన్వీనర్ కొండవీటి నాగబాబుల ఆధ్వర్యంలో పెడన మార్కెట్‌యార్డులో కేక్‌ను కట్ చేసి పంచిపెట్టారు. నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో నాయకులు కేక్‌లు కట్ చేసి మండల స్థాయిలో ఏఎంసీలో జన్మదిన వేడుకలు నిర్వహించారు.
- పెడన పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్, బంటుమిల్లి రోడ్డు సెంటర్, తోటమూల సెంటర్లలో కేక్‌లను కట్ చేసి పంపిణీ చేశారు. మున్సిపల్ వైస్ చైర్మన్లు ఎండీ ఖాజా, బైలపాటి జ్యోతి, మైనార్టీ నాయకుడు అయూబ్‌ఖాన్, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

క్షీరాభిషేకాలు, పండ్ల పంపిణీ..

మచిలీపట్నంటౌన్: స్థానిక లక్ష్మీటాకీసు సెంటర్‌లో 2వ డివిజన్ కార్పొరేటర్ పరింకాయల విజయ్ ఆధ్వర్యంలో సీఎం జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. భారీ కేక్‌ను మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు), మాజీ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్‌దాదా, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ బూరగడ్డ రమేష్‌నాయుడు తదితర నాయకులు కట్ చేశారు. మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ సీఎం జగన్ ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని పలు హామీలను అమలు చేస్తూ పేదలకు సంక్షేమపాలన అందిస్తున్నారని చెప్పారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మార్కెట్ యార్డు చైర్మన్ గాడెల్లి డేవిడ్ శామ్యూల్, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడవల్లి నాగరాజు, రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు బందెల థామస్ నోబుల్, గాజుల భగవాన్, మన్నే శేషారావు, బూరగ రామారావు, శ్రీకాకోళపు నరసింహగుప్తా, పలు డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సర్వజన ఆస్పత్రిలో పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ, మాజీ మునిసిపల్ చైర్మన్ సలార్‌దాదా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. అలాగే బుధవారం అర్ధరాత్రి రామానాయుడుపేట సెంటర్‌లో వైఎస్సార్ సీపీ శ్రేణులు సీఎం జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ చిత్రపటానికి నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు వీఏఎన్ మూర్తి, కో–ఆప్షన్ సభ్యుడు బేతపూడి రవి, నాయకులు పాలసాయి, ఫణి తదితరులు పాల్గొన్నారు.

ఎండీయూ వాహనాలతో భారీ ర్యాలీ

నగరంలోని ఎండీయూ వాహనాల నిర్వాహకుల ఆధ్వర్యంలో వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. రామానాయుడుపేట సెంటర్ నుంచి ప్రారంభమైన ర్యాలీ ప్రధాన రహదారుల మీదుగా లక్ష్మీటాకీసు సెంటరుకు చేరింది. వాహనదారులు ఏర్పాటు చేసిన కేక్‌ను పేర్ని కిట్టు కట్ చేశారు. ఎండీయూ వాహనదారుల సంఘం జిల్లా నాయకుడు పిండి శ్యాంబాబు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

- **కృత్తివెన్ను:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా గురువారం ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో భారీ కేక్‌లను కట్‌చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. చినగొల్లపాలెం సచివాలయం వద్ద ఎంపీపీ గరుడప్రసాద్, జెడ్పీటీసీ రత్నకుమారి, ఏఎంసీ చైర్మన్ గంగాధర్, సర్పంచ్ సునీల్, నాయకులు లక్ష్మోజీ, జాన్‌రత్నం, బన్ను, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. యండపల్లి, లక్ష్మీపురం గ్రామాల్లో నిర్వహించిన వేడుకల్లో సర్పంచ్‌లు ప్రభాజీ, సుబ్రహ్మణ్యం, ఎ. సాయి, పి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మోపిదేవి మండలంలో..

మోపిదేవి: మోపిదేవి ప్రధాన గుడి సెంటర్‌లో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గరికిపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు కట్ చేసి పంచిపెట్టారు. ముఖ్యమంత్రిగా జగనన్న బాధ్యతలు చేపట్టి నవరత్నాల పేరుతో అనేక సంక్షేమ పథకాలు పేదలకు అందించారని కొనియాడారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. సర్పంచ్‌లు నందిగం మేరీరాణి, కొలసాని వెంకటకృష్ణ, ఎంపీటీసీ సనకా వెంకట రాజేష్‌బాబు, పీఏసీఎస్ చైర్‌పర్సన్లు రావి రాంప్రసాద్, ఆది రాంబాబు, తుటారం కృష్ణ, గరికిపాటి గోవిందరాజులు, కోసూరు కోటేశ్వరరావు, రెడ్రౌతు వెంకట రమణ, ముత్యాల గోపాలరావు, కామిశెట్టి వెంకట సురేష్‌బాబు, లింగం జగదీష్ కుమార్, బండారు సూరిబాబు, రాయన సత్యనారాయణ, రెడ్రౌతు రాంప్రసాద్, మత్తి రాంప్రసాద్ పాల్గొన్నారు.

వాడవాడలా జగన్ జన్మదిన వేడుకలు..

కోడూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను గురువారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో కోడూరు ప్రధాన సెంటర్‌లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. లింగారెడ్డిపాలెం, వి.కొత్తపాలెం, ఉల్లిపాలెం, మాచవరం, విశ్వనాథపల్లి, మందపాకల, రామకృష్ణాపురం గ్రామాల్లో పార్టీ నేతలు కేక్‌లు కట్ చేసి బాణసంచా కాల్చారు. యువ నేత సింహాద్రి వికాస్, దివి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీరవెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కే ప్రజల మద్దతు

అవనిగడ్డ: గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రెండోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే సింహాద్రి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వంతెన సెంటర్‌లోని దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్యే సింహాద్రి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే సింహాద్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా అమలు కాని ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం జగనన్న అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కో–ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్‌బాషా, యూత్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గాజుల జయగోపాల్ స్థానిక ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు.

- **అవనిగడ్డ:** మండల పరిధిలోని శ్రీ సాయిజ్ఞాన మందిరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా మందిర నిర్వాహకులు సింహాద్రి లక్ష్మి కేక్ కట్ చేసి షిర్డీ సాయికి ప్రసాదంగా అందజేశారు. పెద్దఎత్తున మహిళలు పాల్గొన్నారు.

ఘంటసాలలో..

ఘంటసాలలో జరిగిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకల్లో ఏఎంసీ చైర్మన్ వేమూరి వెంకట్రావ్, జెడ్పీటీసీ తుమ్మల మురళీకృష్ణ, ఎంపీపీ వేమూరి రజనీకుమారి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు.

నాగాయలంకలో..

నాగాయలంకలో జరిగిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకల్లో పార్టీ మండల కన్వీనర్ భోగాది శేషగిరిరావు, జెడ్పీటీసీ మోకా బుచ్చిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ మద్ది చిన్నారి కేక్ కట్ చేసి నాయకులు, అభిమానులకు తినిపించారు. పలువురు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంలో జరిగిన మేలును వివరించారు.



మోపిదేవి సెంటర్‌లో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రమేష్‌బాబు



పెడన పట్టణంలో కేక్ కట్ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి తదితరులు



బందరు ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పేర్ని కిట్టు



బందరులో ఎండీయూ వాహనాలతో ర్యాలీ



కోడూరులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

యువకుల రక్తదానం

బంటుమిల్లి: రక్తదానం ప్రాణదానంతో సమానమని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. గురువారం వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు సుజ్ఞానం మహేష్ ఆధ్వర్యంలో స్థానిక సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి జోగి రమేష్ ప్రారంభించి మాట్లాడారు. యువకులు రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. శిబిర నిర్వహణకు తీసుకున్న జాగ్రత్తలను డాక్టర్ హనుమంతయ్యను అడిగి తెలుసుకున్నారు. రక్తదానం చేసిన యువకులకు పళ్లు, డ్రింక్స్ అందజేశారు. మచిలీపట్నం శ్రీ పట్టాభి రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శిబిరంలో పాల్గొన్న 35 మంది యువకుల నుంచి రక్తాన్ని సేకరించారు. తొలుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ వి. చినబాబు, జెడ్పీటీసీ ఎం. వెంకటరమణ, వైస్ ఎంపీపీ ఓ. చిన్నారిబాబు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ టి. శ్రీనివాసరావు, ఏఎంసీ వైస్ చైర్మన్ పి. బాబూరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

గూడూరులో మిఠాయిల పంపిణీ

గూడూరు: గూడూరులోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో జరిగిన వేడుకల్లో కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ తలుపుల వెంకట కృష్ణారావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు కేక్ కట్ చేశారు. పోలవరంలో వైస్ ఎంపీపీ పిచ్చుక గంగాధరరావు, సర్పంచి నక్కిన నాగరాజు, తరకటూరులో ఎంపీటీసీ సభ్యుడు జక్కా ధర్మారాయుడు, ఆకులమన్నాడులో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఫైజుల్ రహ్మాన్, కోకనారాయణపాలెంలో సర్పంచి బండి అంజలికుమారి, కప్పలదొడ్డిలో సర్పంచి యక్కల మాధవి, రామరాజుపాలెంలో సర్పంచి పరసా రాజు ఆధ్వర్యంలో జగనన్న జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పార్టీ శ్రేణులు స్థానిక పాఠశాలల్లో మిఠాయిలు పంపిణీ చేశారు. మండలంలోని పలు ప్రాంతాల్లో సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి యువకులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.



పెడనలో కేక్ కట్‌చేస్తున్న ఎంపీపీ వాణి, ఏఎంసీ చైర్‌పర్సన్ చారుమతి తదితరులు



బందరులో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కటౌట్‌కు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



చినగొల్లపాలెంలో సీఎం జగన్ జన్మదిన వేడుకల్లో పార్టీ శ్రేణులు



అవనిగడ్డ వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ



తరకటూరులో భారీ కేక్ కట్ చేస్తున్న ఎంపీటీసీ జక్కా ధర్మారాయుడు

పేద విద్యార్థుల ఉన్నత చదువులకు జగనన్న అండ

మంత్రి జోగి రమేష్

పెడన/బంటుమిల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యారంగంలో తీసుకువచ్చిన విప్లవాత్మకమైన మార్పులతో పేద విద్యార్థులు అంతర్జాతీయ వేదికలపై సత్తా చాటుతున్నారని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని పెడన పార్టీ కార్యాలయం వద్ద, బంటుమిల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లను మంత్రి జోగి రమేష్ అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం చదువులను ప్రవేశపెట్టడమే కాకుండా ఆయా పాఠశాలల రూపురేఖలను మార్చివేసి నాణ్యమైన విద్యను అందించేలా జగన్ మామయ్య చర్యలు తీసుకున్నారని చెప్పారు. చాలా మంది విద్యార్థులు తమ ప్రతిభను చూపిస్తూ జాతీయ, అంతర్జాతీయ వేదికలపై సత్తా చూపించే సువర్ణావకాశాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కల్పించారని చెప్పారు. మంచి మనుస్సున్న ముఖ్యమంత్రి జగన్ ఎంతో సాహసోపేత నిర్ణయాలతో పాఠశాల విద్యలో పెను మార్పులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. పాఠశాల భవనాల స్థానంలో నాడు–నేడు ద్వారా శిథిలావస్థకు చేరిన కొత్త వాటిని నిర్మించి, తరగతి గదులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేలా చేశారన్నారు. కార్పొరేట్ బడులను తలదన్నేలాగా ప్రభుత్వ పాఠశాలను అత్యాధునికంగా మలచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌దేనని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధిస్తూ వారిని అంతర్జాతీయ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా సిద్ధపరుస్తున్న ఘనత మన రాష్ట్రానికి దక్కుతుందని, ఇది కూడా మన సీఎం చలువేనని చెప్పారు. పెడన నియోజకవర్గంలోని మొత్తం 56 ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 8వ తరగతి చదువుతున్న 1,787 మంది విద్యార్థులకు రూ.5,71,84,000 విలువైన ట్యాబ్‌లను విద్యార్థులకు ఉచితంగా అందించనున్నామని వివరించారు. పెడన మండలంలో 12 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 475 మందికి, గూడూరులో 12 పాఠశాలకు చెందిన 393 మందికి, బంటుమిల్లి మండలంలో 15 పాఠశాలలకు చెందిన 407 మందికి, కృత్తివెన్ను మండలంలో 17 పాఠశాలకు చెందిన 512 మంది విద్యార్థులకు వీటిని అందిస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలను అందిస్తూ దేశంలో ఎందరికో స్ఫూర్తిదాయకంగా సీఎం జగనన్న నిలిచారని చెప్పారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాగకుమారి, చారుమతి, వాణి, ఖాజా, జ్యోతి, అచ్యుతరావు, రామానాయుడు, నాగబాబు, అయూబ్ ఖాన్, ఎంఈఓ 1, 2లు దుర్గాప్రసాద్, హరనాథ్, బంటుమిల్లి ప్రజాప్రతినిధులు చిన బాబు, వెంకటరమణ, ఎంఈఓ త్రిపుర సుందరీదేవి, వెంకటేశ్వరరావు, నాయకులు, పాల్గొన్నారు.



బంటుమిల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థినులతో మంత్రి జోగి రమేష్

ఏసుక్రీస్తు ఆశీస్సులతో సుభిక్షంగా ఉండాలి

గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడరూరల్: ఏసుక్రీస్తు ఆశీస్సులతో నియోజకవర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) ఆకాంక్షించారు. మందపాడు న్యూ కాలనీలో నూతనంగా నిర్మించిన హోలీ స్పిరిట్ టెంపుల్ మినిస్ట్రీస్ (చర్చి)ను ఎమ్మెల్యే కొడాలి నాని గురువారం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే కొడాలి నానికి చర్చి నిర్వాహకులు బొకె అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో మత సామరస్యం పాటిస్తూ పేదల అభ్యున్నతికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై చంద్రబాబు మత రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. ఎంత మంది ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ప్రజల బలం, దేవుని ఆశీస్సులు ఉన్నంత వరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎవరూ ఏమి చేయలేరన్నారు. అనంతరం ఎమ్మెల్యే కొడాలి నానిని చర్చి నిర్వాహకులు పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్, గొర్ల శ్రీను, మండల సచివాలయాల కన్వీనర్ కారే జోసఫ్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ చుక్కా నాగలక్ష్మి, పాస్టర్ జాషువా, పార్టీ నాయకుడు విక్టర్‌పాల్, గ్రామ ప్రముఖుడు ఉపద్రష్ట రాంబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్: పెత్తందారులపై వై.ఎస్.జగన్ పోరాటం చేస్తున్నారని ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. విక్టరీ బాప్టిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలను కేక్ కట్ చేసి కొడాలి నాని చేతుల మీదుగా ప్రారంభించారు. ఓట్ల కోసం ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబుకు గుణపాఠం చెబుతూ పేదలందరూ సీఎం జగన్‌కు మద్దతు పలకాలని కోరారు. డివిజన్‌లోని పలు చర్చిల అభివృద్ధికి నగదు చెక్కులతో పాటు పాస్టర్లకు అసోసియేషన్ సమకూర్చిన నూతన వస్త్రాలను ఆయన చేతుల మీదుగా అందించారు. వేడుకల్లో పాస్టర్ పండు మద్దాలి, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ సెల్ జోన్ కన్వీనర్ విక్టర్ పాల్, దుక్కిపాటి శశిభూషణ్, హనుమంతరావు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కొడాలి నానికి బొకె అందజేసి స్వాగతం పలుకుతున్న చర్చి నిర్వాహకులు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే కొడాలి నాని

రైతు సంక్షేమమే జగనన్న లక్ష్యం

తోట్లవల్లూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముందుకు సాగుతున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పేర్కొన్నారు. తోట్లవల్లూరు బస్టాండ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన నార్తువల్లూరు రైతుభరోసా కేంద్రాన్ని గురువారం రాత్రి ఆయన ప్రారంభించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకుని రైతుభరోసా కేంద్రం, ఎస్సీ వాడ వద్ద ఏర్పాటు చేసిన కేక్‌లను అనిల్‌కుమార్ కట్ చేసి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ జొన్నల రామ్మోహన్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కళ్లం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీలు కళ్లం శివారెడ్డి, మెల్లంపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడరూరల్: తుఫాన్ కారణంగా పంట నష్టపోయిన రైతుల వివరాలను మండలంలోని ఆయా రైతుభరోసా కేంద్రాల వద్ద జాబితాలను ప్రదర్శనకు ఏర్పాటు చేసినట్లు ఏడీఏ నిమ్మగడ్డ రమాదేవి తెలిపారు. మండలంలోని మల్లాయపాలెం, బిళ్లపాడు, మోటూరు, చౌటపల్లి తదితర గ్రామాల్లో పంట నష్టపోయిన రైతుల వివరాలతో కూడిన జాబితాలను గురువారం ప్రదర్శనకు ఏర్పాటు చేశారు.

మొవ్వ: మిచాంగ్ తుపాను ప్రభావంతో కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంట నష్టాన్ని అంచనా వేసి, బాధిత రైతుల జాబితాను అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ప్రదర్శించినట్లు ఏవో కె.శివ ప్రసాద్ తెలిపారు. రైతులు తమ వివరాలను పరిశీలించుకోవాలని, అభ్యంతరాలుంటే తెలియజేయాలని కోరారు.















మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం



అభివృద్ధి పనుల ప్రారంభంలో పాల్గొన్న పేర్ని కిట్టు, మేయర్ వెంకటేశ్వరమ్మ

పేర్ని కిట్టు

మచిలీపట్నంటౌన్: నగరంలో అవసరమైన ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వైఎస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇన్‌చార్జి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. నగరంలోని రెండో డివిజన్‌లో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించ తలపెట్టిన సిమెంట్ రోడ్లు, పక్కా డ్రెయిన్ల పనులకు పేర్ని కిట్టు నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్లలో ఇంకా మౌలిక వసతులను గడపగడపకు మన ప్రభుత్వం నిధులతో సమకూరుస్తామని చెప్పారు. సీఎం జగన్ అమలు చేస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నగరాలు, పట్టణాలు, గ్రామాల్లో మిగిలి ఉన్న మౌలిక వసతులను కల్పించే అవకాశం కలుగుతోందన్నారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్లు మాడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, మునిసిపల్ మాజీ చైర్మన్ షేక్ సలార్ దాదా, జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడవల్లి నాగరాజు, వైఎస్సార్ సీపీ నగర కన్వీనర్ మేకల సుబ్బన్న, మాజీ కౌన్సిలర్లు చిటికిన నాగేశ్వరరావు, శీలం బాబ్జీ, కార్పొరేటర్ పరింకాయల విజయ్, వైఎస్సార్ సీపీ నాయకులు బూరగ రామారావు, షేక్ మొహమ్మద్ సాహెబ్, మిరియాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల వినియోగంపై అవగాహన



చల్లపల్లి: ఓటర్లకు ఈవీఎంల వినియోగం, వీవీ ప్యాట్స్ వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక సంపటాలమ్మ ఆలయం వద్ద ఓటర్లచే నమూనా పోలింగ్ నిర్వహించారు. ఈవీఎంలో వేసిన ఓటు వీవీ ప్యాట్‌లో చూపించి ఓటర్లకు స్పష్టతనిచ్చారు. ఈ నెల 13 నుంచి 2024 జనవరి 20 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో సత్యనారాయణ, వీఆర్వోలు చల్లపల్లి దుర్గాప్రసాద్, క్లోపల్లి బేబీ, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ అవనిగడ్డ రేణుక, బీఎల్ఓ కె.వినోద్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

మోపిదేవి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఇంగ్లిష్, తెలుగు మీడియం విద్యార్థులకు ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు టెన్త్ స్టడీ మెటీరియల్‌ను అందచేశారు. మోపిదేవి జెడ్పీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారికరాము అందించిన స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌ను గురువారం పంపిణీ చేశారు. ఎంఈఓ–1 విద్యాసాగర్ మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో స్ఫూర్తి మెటీరియల్ చదివిన విద్యార్థులకు మంచి మార్కులు వస్తాయన్నారు. సర్పంచ్ నందిగం మేరీ రాణి, ఏఎంసీ చైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

పెడన: మండల పరిధిలోని కట్లపల్లి గ్రామంలో కృష్ణా మిల్క్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం పాల ఉత్పత్తిదారులకు బోనస్‌ను పంపిణీ చేశారు. యూనియన్ పాలకవర్గ సభ్యులు అర్జా వెంకట నగేష్ 90 మంది పాల ఉత్పత్తిదారులకు రూ.1,53,310లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ కట్లపల్లి పాల ఉత్పత్తిదారుల పరస్పర సహాయక సహకార సంఘంలో నాలుగు నెలలకు బోనస్‌ను పంపిణీ చేశామన్నారు. గుడ్లవల్లేరు పాలసీతలీకరణ కేంద్రం పరిధిలో మొత్తం 102 గ్రామాల్లో రూ.60.90 లక్షలు, జిల్లా స్థాయిలో 1.50 లక్షల మంది పాల ఉత్పత్తిదారులకు రూ.14.41 కోట్లను బోనస్‌గా పంపిణీ చేశామని చెప్పారు. యూనియన్ పాల ఉత్పత్తిదారుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో గుడ్లవల్లేరు పాల శీతలీకరణ కేంద్రం మేనేజర్ తోట సత్యనారాయణ, సంఘ అధ్యక్షుడు వీరంకి శ్రీనివాసరావు, సూపర్ వైజర్ బసవ రాజ్‌కుమార్, వేతన కార్యదర్శి రాము, గణేష్, పాల ఉత్పత్తిదారులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభ

గుడివాడ టౌన్: స్థానిక ఆంధ్ర నలంద మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులు విజయపరంపరలో దూసుకుపోతున్నారు. విజయవాడలో జరిగిన ఏకపాత్రాభినయ పోటీల్లో పాఠశాల విద్యార్థిని వాగ్దేవి విజయం సాధించగా జిల్లా స్థాయి సైన్స్ అండ్ ఎగ్జిబిషన్, పెయింటింగ్ పోటీల్లో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించి బహుమతులు సాధించారని పాఠశాల హెచ్ఎం పి.లక్ష్మీ స్రవంతి తెలిపారు. విద్యార్థులు వసంత సాయి, భార్గవ్ రామ్ సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలు, కౌశల్ పోటీలలో షేక్ బాజీ, సుదర్శన్ తేజ, మణికంఠ మొదటి రెండు బహుమతులు సాధించారని తెలిపారు. వీరికి గైడ్‌చేసిన టీచర్ పీవీవీ సత్యనారాయణ, టి.దస్తగిరి, కె.పద్మకుమారిని అభినందించారు.

రేపు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

పెడన: పెడన పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్‌లో నిర్వహిస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అజెండాలోని 23 అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. కౌన్సిల్ సభ్యులు, కో–ఆప్షన్ సభ్యులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.





















